138) పాడి

ప॥ అనుచు లోకములెల్ల నదె జయవెట్టేరు। నిను గొల్చితి గానవే నీరజాక్షుడా॥

చ॥ అదివో కోనేటిలోన నదివో సర్వతీర్థములు। అదివోపైడిమేడలహరినగరు।
పొదలి పరుషలెల్లా పొదిగి సేవించేరు। యిదివో వరము లిచ్చె నిందిరానాథుడు॥

చ॥ అదివో వేదఘోషము అదివో సురలమూక। అదివో విశ్వరూపము అద్భుతమందె।
గుదిగొనె బుణ్యములు కోట్లసంఖ్యలు చేరె। యిదివో దయదలచె నీశ్వరుడు॥

************************************************************************************************



************************************************************************************************

చ॥ అదివో శ్రీవేంకటేశు డక్కున నలమేల్మంగ। అదివో నిత్యశూరులు ఆళువారలు।
నిదులశేషాచలము నిక్కి పైపై బొడచూపె। యిదివో కొలువున్నాడు హృదయాంతరాత్ముడు॥